MHR TV

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

సంపుటి: 18 సంచిక: 282 | MEDAK | Editor: PURAM MAHESHWAR | శనివారం 07-06- 2025 | పేజీలు: 12 | వెల: రూ.1.00




## ఎలాన్ మస్క్‌తో తెగదెంపులు..

2వ పేజీలో...

**ప్రభుత్వ ఒప్పందాలు రద్దు చేస్తానన్న ట్రంప్!**

- ఎలాన్ మస్క్ ప్రభుత్వ కాంట్రాక్టులు, సబ్సిడీలు రద్దు చేస్తానన్న ట్రంప్
- బడ్జెట్‌లో డబ్బు ఆదాకు ఇదే సులువైన మార్గమని ట్రంప్ వ్యాఖ్య
- గత ఎన్నికల్లో తన సాయం లేకుంటే ట్రంప్ ఓడిపోయేవారని మస్క్ ఆరోపణ
- ట్రంప్ “వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్”పై మస్క్ తీవ్ర విమర్శలు
- ఎలక్ట్రిక్ వాహన ప్రోత్సాహకాల రద్దుతోనే మస్క్‌కు సమస్యనన్న ట్రంప్
- ఒకప్పుడు సలహాదారుగా ఉన్న మస్క్‌తో తీవ్రంగా దెబ్బతిన్న ట్రంప్ సంబంధాలు



## కాశ్మీర్‌లో మరో అద్భుత ఆవిష్కరణ

2వ పేజీలో...

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
-శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

శ్రీనగర్,జూన్6 :ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు.





2వ పేజీలో...

## రోజు రోజుకి పెరుగుతున్న కరోనా కేసులు

- దేశంలో 5,364కు చేరిన కరోనా యాక్టివ్ కేసులు
- గడిచిన 24 గంటల్లో కరోనాతో నలుగురు మృతి
- కేరళలో ఇద్దరు, పంజాబ్, కర్నాటకలో ఒక్కొక్కరు మృతి
- ఈ ఏడాది ఇప్పటివరకు 55 మంది కొవిడ్‌తో మృతి

న్యూ ఢిల్లీ : దేశంలో మహమ్మారి కరోనా వైరస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కరోనా బారిన పడిన వారి సంఖ్య నేటికి ఐదు వేలు దాటింది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 5,364గా ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. పలు రాష్ట్రాలలో 4,724 మంది కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని.. ఇప్పటివరకు వైరస్‌తో దేశవ్యాప్తంగా 55 మంది మరణించినట్లు పేర్కొంది. కాగా, గత 24 గంటల్లో 498 కొత్త కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి.



2వ పేజీలో...

## రేవంత్ మౌనం ఎందుకో..?

హైదరాబాద్, జూన్ 6,: సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ టార్గెట్‌గానే పదేళ్ల పాటు రాజకీయ పోరాటం చేసి..సమయం వచ్చిన ప్రతీసారి గులాబీ పార్టీని, ఆ పార్టీ లీడర్లను కార్నర్ చేస్తూ వస్తూ ఉన్నారు. అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా రేవంత్ మెయిన్ టార్గెట్ బీఆర్ఎస్సే. ఇష్యూ ఏదైనా..సమయం, సందర్భం కాకపోయినా కేసీఆర్ ప్రస్తావన లేకుండా రేవంత్ ప్రసంగం ముగిసేది కాదు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లో పెద్ద రచ్చే జరుగుతోన్న రేవంత్ రియాక్ట్ కాకపోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఎమ్మెల్సీ కవిత లెటర్, కేటీఆర్ టార్గెట్‌గా ఆమె విమర్శలు ఒక ఎత్తు అయితే..కేసీఆర్‌కు కాళేశ్వర కమిషన్ నోటీసులపై ధర్నా చేశారు కవిత. అంతేకాదు గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాటల తూటాలు పేలుస్తున్నారు. కవిత అధికార పార్టీని అంత టార్గెట్ చేస్తున్నా, బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని చర్చ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏ చిన్న ఇష్యూపైనా అయినా వెంటనే రియాక్ట్ అయ్యే రేవంత్..ఆ పార్టీలో పెద్ద దుమారే చలరేగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్న చర్చ మొదలైంది.




## నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

2వ పేజీలో...

**ఆగస్ట్ 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,జూన్6 : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.



## ఇసుక అక్రమ రవాణా ఆగేనా..?

ఖమ్మం, జూన్ 6, : అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పే రుతో మరికొందరు పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. బూర్గంపాడు మండలంలో ప్రవహించే గోదావరి,కిన్నెరసాని వాగు నుంచి నిర్విరామంగా ఇసుక దోపిడీ జరుగుతోంది.ఈ గోదావరి, కిన్నెరసాని వాగుల నుంచి మండలంలోని పలు ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇసుక దందా మూ డు 'పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతోం ది.అధికార పార్టీకి చెందిన నాయకులే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా మొదలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గోదావరి, కిన్నెరసాని వాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.



## వరంగల్ మహాకాళి ఆలయానికి మహర్దశ

2వ పేజీలో...

వరంగల్, జూన్ 6,: వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా రూ.20 కోట్లతో ఆలయానికి నాలుగు వైపులా రాజగోపురాలు నిర్మిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. భద్రకాళి వేద విద్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వెల్లడించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె పేర్కొన్నారు. కొత్తగా 14 ఆలయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయం చుట్టూ మాడవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ..

# ఎలాన్ మస్క్‌తో తెగదెంపులు..



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. మస్క్‌కు కేటాయించిన ప్రభుత్వ కాంట్రాక్టులు, సబ్సిడీలను రద్దు చేయడమే బడ్జెట్‌లో బిలియన్ల డాలర్లు ఆదా చేయడానికి సులువైన మార్గమని ట్రంప్ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "బైడెన్ దీన్ని ఎందుకు చేయలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది!" అని కూడా ట్రంప్ పేర్కొన్నారు. గత ఏడాది ఎన్నికల ప్రచారానికి తాను 250 మిలియన్ డాలర్లకు పైగా విరాళం ఇచ్చానని, ఆ సాయం లేకపోతే ట్రంప్ ఓడిపోయి ఉండేవాడినని మస్క్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగారు. ట్రంప్ కృతఘ్నత చూపుతున్నారని మస్క్ ఆరోపించారు. అంతకుముందు, తానే మస్క్‌ను వైట్‌హౌస్ విడిచిపెట్టమని కోరానని, దాంతో టెస్లా సీఈఓ "పిచ్చిగా ప్రవర్తించారని" ట్రంప్ తెలిపారు. "ఎలాన్‌తో 'సహనం నశిస్తోంది', నేను అతన్ని వెళ్ళిపొమ్మన్నాను. అందరూ ఎలక్ట్రిక్ కార్లు కొనాలని బలవంతపెట్టే ఈవీ ఆదేశాన్ని

మొదటిపేజీ తరువాయి...

నేను తీసివేశాను (ఇది నేను చేయబోతున్నానని అతనికి నెలల తరబడి తెలుసు!), దాంతో అతను పిచ్చివాడిలా ప్రవర్తించాడు" అని ట్రంప్ అన్నారు. అయితే, అమెరికన్లు గ్యాసోలిన్ కార్లు కొనకుండా నిషేధించే ఎలాంటి ఫెడరల్ ఆదేశం ఎప్పుడూ లేదని సమాచారం. గురువారం ఓవల్ ఆఫీస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, తన "వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్"ను ఎలాన్ మస్క్ వ్యతిరేకిస్తున్నారని, దానికి కారణం ఆ బిల్లులో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు తొలగించడమేనని ట్రంప్ వ్యాఖ్యానించారు. మస్క్‌తో తన స్నేహం కొనసాగుతుందో లేదో చెప్పలేనని, బిల్లు అంతర్గత విషయాలు మస్క్‌కు తెలుసని ఆరోపించారు. దీనికి మస్క్ స్పందిస్తూ, చమురు, గ్యాస్ సబ్సిడీలను బిల్లులో కొనసాగించడం "చాలా అన్యాయం!!" అని ట్వీట్ చేశారు. "ఈ బిల్లును నాకు ఒక్కసారి కూడా చూపించలేదు, రాత్రికి రాత్రే ఆమోదించారు, కాంగ్రెస్‌లో కూడా ఎవరూ దాన్ని చదవలేకపోయారు!" అని మస్క్ పేర్కొన్నారు. ఒకప్పుడు ట్రంప్‌కు సన్నిహిత సలహాదారుగా, మద్దతుదారుగా ఉన్న మస్క్‌తో సంబంధాలు ఇంత త్వరగా దెబ్బతినడం గమనార్హం. గత జులైలో పెన్సిల్వేనియా ర్యాలీలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన కొద్దిరోజులకే మస్క్ ఆయనకు మద్దతు ప్రకటించారు. ఆ తర్వాత ట్రంప్ ఎన్నికల కోసం మస్క్ పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసినట్టు వార్తలు వచ్చాయి. ట్రంప్ అధ్యక్షుడయ్యాక, మస్క్ ఆయనకు అత్యంత సన్నిహితుడయ్యారు. వైట్‌హౌస్‌లోని లింకన్ బెడ్‌రూమ్‌లో బస చేయడం, కేబినెట్ సమావేశాల్లో పాల్గొనడం వంటివి చేశారు. గత వారం ఓవల్ ఆఫీస్‌లో మస్క్ ట్రంప్‌కు వీడ్కోలు పలికారు.

# ఇసుక అక్రమ రవాణా ఆగేనా..?

మొదటిపేజీ తరువాయి...

మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ స్థాయిలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూ ర్గంపాడు మండలంలో ఇసుక అక్ర మ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుక ను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అం డదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతు న్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామా ల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్,రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలే అతివే గంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భ యాందోళనకు గురవుతున్నారు. ఇసుక దం దాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు. బూర్గంపాడు మండలంలోని కిన్నెరసాని వాగు ఆనుకుని ప్రవహించే ఉప్పసాక,పినపాక పట్టి నగర్, బుడ్డగూడెం,సోంపల్లి, గోదావరి పరీవాహక ప్రాంతాలైనా ఇరవెండి,సారపాక, తాళ్ళగొమ్మూరు, రెడ్డిపాలెం గొమ్మూ రు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. పోలీసులు,అధికారులు ఎవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు. అనుమతులు పొందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉదయం 9:30 గంటల నుంచి సా యంత్రం 5:30 గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. కానీ ఉదయం 7 గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని ట్రాక్టర్లు



తీసుకెళ్తున్నారు? ఎక్కడికి చేరవేస్తున్నారన్న దీనిపై అధికారుల నిఘా కరవైంది. దీంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది. అనుమతుల పేరుతో టిప్పర్లలో ఇసుక రవాణా ఒక ఎత్తయితే.. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శిరీష అన్నారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఇసుక కూపన్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్టను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టెంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

# రేవంత్ మౌనం ఎందుకో...

మొదటిపేజీ తరువాయి...

అంతేకాదు కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్న ప్రచారం జరిగింది. రేవంత్‌రెడ్డే కవితతో లేఖ రాయించార న్న గుసగుసలు వినిపించాయి. అంతే కాకుండా కవిత కేసీఆర్‌కు రాసిన లెటర్ లీకవ్వడం వెనుక కూడా రేవంత్ రెడ్డి ఉన్నారన్న టాక్ వినిపించింది. ఇదే సమయంలో కవిత కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది. ఆరుగురు ఎమ్మెల్యేలతో వస్తానని మంత్రి పదవి ఇవ్వాలని ఆమె కాంగ్రెస్ అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టారనే వార్తలు వచ్చాయి. ఆ ప్రచారాన్ని కవిత కొట్టేపారేశారు. అక్కడితో ఆగకుండా కాంగ్రెస్ మునిగిపోయే నావ, ఆ పార్టీలో తానెందుకు చేరతానంటూ కామెంట్ చేశారు కవిత. ఆమె వ్యాఖ్యలపై మంత్రుల నుంచి హస్తం పార్టీ సీనియర్ లీడర్ల వరకు అందరూ రియాక్ట్ అయ్యారు. రేవంత్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిరేపుతోన్న అంశం. మాజీ సీఎం కేసీఆర్‌కు సంబంధించిన ఏ అంశంపైనైనా క్షణాల్లో రియాక్ట్ అయ్యే సీఎం రేవంత్.. ఈ సారి కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాటలు నడుస్తున్నా ఎందుకు స్పందించడం లేదన్నది అందరిలో మెదిలే ప్రశ్న. అందులోనూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్‌గా కవిత చేసిన విమర్శలు, ఆరోపణలపై రేవంత్ రెడ్డి తప్పనిసరిగా రెస్పాండ్ అవుతారని అంతా భావించారు. బీఆర్ఎస్ పార్టీలోని అన్ని అంశాలపై నేరుగా మాట్లాడకపోయినా కనీసం మీడియాతో చిట్‌చాట్‌లోనైనా స్పందించే రేవంత్ ఈ సారి ఎందుకు మౌనంగా ఉన్నారన్నదే రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది. కనీసం కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్ ఉన్నారన్న ప్రచారం జరిగినప్పుడైనా ఆయన స్పందిస్తారని రాజకీయవర్గాలు భావించాయి. కానీ రేవంత్ సైలెంట్‌గానే ఉంటూ వస్తున్నారు. అదీ కాకుండా కవిత కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న చర్చ జరిగినప్పుడు కూడా రేవంత్ రెస్పాండ్ కాలేదు. తాను జైల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనంచేసే ప్రయత్నం జరిగిందనికూడా కవితచిట్‌చాట్‌లో చెప్పుకొచ్చారు. మాట్లాడితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని విమర్శించే రేవంత్..కవిత అంత మంచి అస్త్రం అందించినా ఎందుకు రియాక్ట్ కాలేదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ అంశాల్లోనే కాదు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపైనా ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి స్పందించలేదు. ఇలా కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌కు సంబంధించిన ఏ అంశంపైనా ముఖ్యమంత్రి రియాక్ట్ కావడం లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ పేరెత్తితేనే ఒంటికాలుపై లేచే రేవంత్ రెడ్డి..ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనం వహించారన్నదే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తి రేపుతోంది.

# చెరువు నీటిని ఖాళీ చేయొద్దు

## నామాపూర్ గ్రామంలోని జంగం కుంట చెరువును పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



పెగడపల్లి (ధర్మపురి): జూన్ 06 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలో గల జంగం కుంట చెరువులోని నీటిని ఖాళీ చేయొద్దని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. నామాపూర్ గ్రామంలోని జంగం కుంట చెరువును అధికారులు రైతులతో కలిసి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలో గల జంగం కుంట చెరువును పరిశీలించడం జరిగిందని, ఈ చెరువు కింద సుమారు 2 వందల ఎకరాల భూమిని రైతులు సాగు చేయడం జరుగుతుందని,గత రెండు రోజులుగా చెరువులో ఉన్న నీటిని మెగా కంపెనీ వారు ఖాళీ చేస్తున్నారనే విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో, మెగా కంపెనీ అధికారులతో మాట్లాడి ఎలాగైనా చెరువును కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం లింక్ 2 కింద పనులు చేపట్టి వెల్గటూర్ మండలంలో, పెగడపల్లి మండలంలో లక్షల రూపాయలు విలువ చేసే భూములను ఎకరాకు కేవలం 7 నుండి 8 లక్షలు ఇచ్చి తీసుకోవడం జరిగిందని, కానీ చొప్పదండి నియోజకవర్గంలో ఎకరాకు 23 లక్షలు ఇచ్చి భూములను తీసుకోవడం జరిగిందని, గత ప్రభుత్వ పాలకులు ఇక్కడి ప్రాం రైతాంగానికి ఎందుకు నష్టం కలిగించారోనని విమర్శించారు. ప్రస్తుతం ఇట్టి చెరువుమీద ఆధారపడి సాగు చేసుకునే రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,మెగా కంపెనీ వారు కూడా చెరువును తిరిగి నీటితో నింపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,రైతులు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

మొదటిపేజీ తరువాయి...

అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

## మళయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం
## తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

చెన్నై,జూన్6 : ప్రముఖ మలయాళ నటుడు, దసరా సినిమా విలన్ షైన్ టామ్ చాకో కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం వారు ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొట్టింది. తమిళనాడులోని పాలకోట్టాయ్ సమీపంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాకో తండ్రి అక్కడికక్కడే చనిపోయాడు. చాకో, చాకో తల్లి తీవ్రంగా గాయపడ్డారు.

కారు డ్రైవర్, చాకో తమ్ముడికి కూడా గాయాలు అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వరంగల్ మహాకాళి ఆలయానికి మహర్దశ

మొదటిపేజీ తరువాయి...

దేవాదాయశాఖ స్థలంలో ఆలయ సంబంధిత పనులు చేపడుతుంటే అభ్యంతరాలు తెలపడం సరికాదన్నారు. అంతకుముందు, ప్రధానార్చకుడు శేషు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వరంగల్ నగరానికి వాయువ్య దిశలో ఉన్న భద్రకాళి దేవాలయం కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన పురాతన, శక్తివంతమైన ఆలయాల్లో ఒకటి. సుమారు 625 ంఆలో చాళుక్యులచే నిర్మించబడి ఆ తర్వాత కాకతీయ చక్రవర్తులు దీనిని పునరుద్ధరించారని చరిత్రకారులు పేర్కొంటారు. ఈ ఆలయంలో కొలువైన భద్రకాళి అమ్మవారు ఉగ్రరూపంలో దర్శనమిస్తారు. అమ్మవారి విగ్రహం అద్భుతమైన శిల్పకళతో చెక్కబడిన ఏకశిలారూపం. ఆలయం పక్కన ఉన్న భద్రకాళి చెరువు ఆలయ ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఈ చెరువు కాకతీయుల కాలంలో వ్యవసాయానికి, తాగునీటికి ప్రధాన వనరుగా ఉండేది. ఈ ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తుంది. దేవీ శరన్నవరాత్రులు, దసరా వంటి పండుగలకు ఇక్కడ ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మావారి ఆశీస్సులు పొందుతారు. ప్రధాని మోదీ సహా.. పలువురు ప్రముఖులు ఈ ఆలయాన్ని సందర్శించారు. ఈ ఆలయం కాకతీయ వైభవాన్ని, నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది.

# వెంపేట్ విద్యార్థిని అభినందించిన జగిత్యాల జిల్లా విద్యాధికారి




మెట్ పల్లి జూన్ 6: వెంపేట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చిట్యాల స్వాహు కోరుకొండ సైనిక్ స్కూల్ మరియు నవోదయ నందు ప్రవేశము పొందినందుకు జిల్లా విద్యాధికారి రాము నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రామునాయక్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రోజు రోజుకి పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి...

అదే సమయంలో వైరస్‌తో నలుగురు మృతి చెందారు. మరణించిన వారిలో ఇద్దరు కేరళకు చెందిన వారు కాగా.. కర్ణాటక, పంజాబ్‌లలో ఒక్కొక్కరు ఉన్నారు. కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢిల్లీ (562) తరువాతి స్థానాల్లో ఉన్నాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరగబోతోంది?



హైదరాబాద్, జూన్ 6: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనమని చాలామంది భావిస్తారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అవినీతి, నాణ్యతా లోపాలకు నిలయంగా ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని గులాబీ నేతలు అంటుంటే, ఇది మొత్తం అవినీతిమయం అని హస్తం నేతలు విమర్శిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో, ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, డిజైన్‌లో తప్పులున్నాయని, అంచనాలు పెంచేశారని, భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం మార్చి 2024లో ఒక జుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏకసభ్య కమిషన్‌గా ఏర్పాటు చేయబడిన దీనికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రధాన ఆరోపణలు: మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, పంపుహౌస్‌లు మునిగిపోవడం వంటి సంఘటనలు ప్రాజెక్ట డిజైన్‌లో, నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తిచూపుతున్నాయి.

ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రారంభంలో వేల కోట్ల రూపాయలు ఉండగా, అది లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. ఇందులో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలుఉన్నాయని, తక్కువ నాణ్యత కలిగిన సామగ్రిని ఉపయోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ఇందులో ముఖ్య నేతలకు లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ పాత్రపై విచారణ : తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలోనే ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆయనే స్వయంగా ఈ ప్రాజెక్టును ఒక ఇంజినీర్‌గా రూపొందించారన్న ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం సహా అన్ని విషయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషించారన్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావన. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, అంచనాల పెంపు, నిధుల్లో అవినీతి వంటి వాటిపై విచారణ జరిపేందుకు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని మొదట నోటీసుల్లో పేర్కొంది. అయితే, కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని జూన్ 11కు మార్చింది. ప్రాజెక్టు రూపకల్పన దశ నుండి ప్రాజెక్టు ప్రారంభం వరకు జరిగిన అన్ని అంశాలపై కేసీఆర్‌ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రాజెక్టు నిర్ణయాలు, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయన పాత్రపై ఆరా తీయనుంది. తెలంగాణ ఏర్పడిన తొలి ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ పనుల పర్యవేక్షణ, అంచనాల పెంపు, పర్యవేక్షణ లోపాలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం వెనుక గల కారణాలు, నిధుల్లో అవకతవకల ఆరోపణలు వంటి అంశాలపై కాళేశ్వరం కమిషన్ విచారణ జరపనుంది. జూన్ 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలులో మాజీ మంత్రి హరీశ్ రావు పాత్ర, ఆయన నిర్ణయాలు, బాధ్యతలపై కమిషన్ దృష్టి సారించనుంది. కేసీఆర్ తొలి కేబినెట్‌లో ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, వ్యయ అంచనాలు, ఆర్థిక శాఖ అనుమతుల జారీ, నిధుల పంపిణీ, బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక అవకతవకలపై ఆరోపణలు వంటి అంశాలపై విచారణకు ఈటల రాజేందర్‌ను కమిషన్ ప్రశ్నించనుంది. జూన్ 6వ తేదీన విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ విచారణ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు మరింత చర్చకు దారితీసింది.

# గులాబీలో దెయ్యాలు మాయమైనట్టేనా



హైదరాబాద్, జూన్ 6,: ఃఖీా పార్టీలో ఏం జరుగుతోంది. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో ఏం జరగబోతోంది. కవిత విషయంలో నెక్ట్స్ ఏంటి.. షోకాజ్ నోటీసులు ఇస్తారా.. ఇవ్వరా.., కవితపై చర్యలు తీసుకుంటారా లేదా.. ఇంతకీ కవిత కొత్త పార్టీ పెడుతుందా.. ఇలా ఎన్నో ప్రశ్నలు .. ఇన్నాళ్లు లక్షలాది మెదళ్లను కదిలిస్తూనే ఉన్నాయి. కానీ తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మే 2 వతేదిన బీఆర్ ఎస్ పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత లేఖరాశారు. మైడియర్ డాడీ అంటూ మొదలుపెట్టి, మీరు అలా మాట్లాడటం బాగుంది, కానీ ఇలా కూడా మాట్లాడవలసింది. బిజెపితో దోస్తీ అనే అనుమానం రాకుండా విమర్శల డోస్ పెంచాల్సింది. అంటూ బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై , పార్టీలో అనుమానాలు , కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై లేఖలో వివరిస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు..మే 22వ తేది.. సరిగ్గా లేఖ రాసిన ఇరవైరోజుల తరువాత కవిత రాసిన లేఖ లీకైయ్యింది. మీడియా చేతికి కవిత తండ్రికి రాసిన సీక్రెట్ లేఖ చిక్కింది. ఇంకేముంది వరుస కథనాలతో మీడియా హోరెత్తించింది. పార్టీలో ఇన్నాళ్లు గుట్టుచప్పుడుకాకుండా ఉన్న లోపాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మే 23వ తేది.. అమెరికా పర్యటన తిరుగు ప్రయాణంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కవిత మీడియాతో మాట్లడారు. తాను రాసిన లేఖ లీక్ పై ప్రశ్నించిన మీడియా సైతం అవక్కాయ్యేలా సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. తన తండ్రి కేసీఆర్ దేవుడు అంటూ మొదలుపెట్టి, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయి, పార్టీ నుండి కోవర్టులను బయటకు పంపాలి. తాను తన తండ్రికి రాసిన లేఖను లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మే 29వ తేది.. నేను జైలులో ఉన్నప్పుడు బిజెపిలో బిఆర్ ఎస్ విలీనం చేసేందుకు సిద్దమైయ్యారు. ఆ ప్రయత్నాన్ని నేనే అడ్డుకున్నానంటూ తెలంగాణ రాజకీయాల్లో గ్రానేడ్ పేల్చింది. నా జోలికొస్తే బాగోదు. నాపై విదేశాల నుండి బీఆర్ ఎస్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారంటూ మీడియా చిట్ చాట్ లో తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు కవిత. కేసీఆర్ కు నోటీసులు ఇస్తే స్పందించలేదు కానీ, మరో నేతకు నోటీసులు ఇస్తే నానా హంగామా చేస్తారా అంటూ నేరుగా అన్న కేటీఆర్, బావ హరీష్ రావులను టార్గెట్ చేశారు. ఇదే చివరిగా బీఆర్ ఎస్ పార్టీపై కవిత చేసిన విమర్శలు. నేరుగా మీడియా కెమెరాల ముందు ఓసారి, చిట్ చాట్ పేరుతో మరోసారి సొంత పార్టీలో పరిణామాలపై విరుచుకుపడిన కవిత, ఆ దెయ్యాల వల్లే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ధిక్కార స్వరంతో మాట్లాడిన కవిత. ఆ తరువాత మూడు సార్లు మీడియా సమావేశాల్లో మాట్లాడినా, ఎక్కడా పార్టీ ఊసే తేలేదు. దెయ్యాల విషయం తేల్చాలంటూ ప్రశ్నించలేదు. లేఖ లీకు వీరుల మాటెత్తలేదు. ఇదిలా ఉంటే గతంలో ఎన్నడూ లేనట్లుగా మే 31వ తేది తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభించారు. కేసీఆర్ కు కాళేశ్వరంపై నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణకు నోటీసులు ఇవ్వడమేనంటూ, ఈనెల 4వ తేదిన మహాధర్నాకు పిలుపునిచ్చారు. ఇలా పార్టీపై తీవ్ర ధిక్కార స్వరంతో మే 23వ తేదిన మొ?దలైన కవిత ఎపిసోడ్ కు కేవలం ఆరే ఆరు రోజుల్లో గతనెల 29వ తేదితో బ్రేక్ పడింది. ఈ బ్రేక్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనేది క్లారిటీ లేదుకానీ ,ఒక్కటైతే స్పష్టమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతన్నారింతన్నారే.. అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో బిఆర్ ఎస్ లో లీకు వీరులపై చర్యలు తీసుకుంటారు, లేదా కవితకు షోకాజ్ ఇస్తారు అనే ప్రచారం జరిగింది. వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో చివరిన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామతే ఉండేనే ఉంది. అచ్చం ఆ సామెతను తలదన్నేలా ., కవిత ఎపిసోడ్ ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. చిట్ చాట్ లో మాట్లడిన మాటలపై షోకాజ్ ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. కానీ శంషాబాద్ ఎయిర్ పోర్టు సాక్షిగా మీడియా కెమెరాల ముందు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు అంటూ పార్టీ పరువు పోయేలా మాట్లడారు కవిత. కేసీఆర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ అధినేత పార్టీ నడుపుతున్న తీరునే ప్రశ్నించారు. ఇలా పార్టీ లైన్ దాటినా మరి షోకాజ్ ఎందుకు ఇవ్వలేదనేవారు లేకపోలేదు. అదే మరో నేత బిఆర్ ఎస్ కవితలా విమర్శలు చేస్తే పార్టీ నుండి సాగనంపి వారం దాటేది అన్నవారు లేకపోలేదు. బిఆర్ ఎస్ పార్టీలో తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయి అంటూ మొదలైన కవిత ఆగ్రహం, తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఏర్పాటుతో వేరు కుంపటి పెట్టడం, కేసీఆర్ కు జాగృతి రెండో కన్ను అనడం, జాగృతీ జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో బీఆర్ ఎస్ కు దూరమైయ్యారు. తాజాగా మరో అడుగు ముందుకేసి బీఆర్ ఎస్ బాస్ నోటీసులకు నిరసనగా, బీఆర్ ఎస్ చేయాల్సిన నిరసనలు తాను బుజానకెత్తుకుని, జాగృతి ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునివ్వడం చూస్తుంటే, బీఆర్ ఎస్ లో కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను జాగృతీ మంత్రంతో వదిలించినట్లయ్యిందనే విమర్శలొస్తున్నాయి. సొంత కుంపటి కోసం ఇంత రాద్ధాంతం అవసరమా అనే వాదనలు విపిస్తున్నాయి.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జూన్ 6: భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి, చిట్యాల మండలం దూతపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్, రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల సమస్య పరిష్కారంలో కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దని, సదస్సులకు ఆర్జీలు అందించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి, చిట్యాల తహసీల్దార్లు శ్రీనివాసులు, ఇమాం పాషా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంపేటలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



మెట్ పల్లి జూన్ 6: మండలంలోని వెంపేట్ గ్రామము నందు ప్రొఫెసరు జయశంకర్ బడిబాట కార్యక్రమము లో బాగంగా గ్రామ సభ నిర్వహించబడింది. ఇట్టి గ్రామ సభ కు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము నాయక్ పాల్గొని విద్యార్థులను మరియుగ్రామ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రి ప్రిప్రైమరీ స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్ది ప్రాథమిక తరగతులకు పంపించాలి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వము అందిస్తున్న ఉత్తమ బోధనలు అందుకోవాలని టెక్స్ట్ బుక్స్ ,నోట్ బుక్స్ యూనిఫార్మ్ లతో బాటు మధ్యహ్న భోజన వినియోగించు కోవాలి అని తెలియ చేసినారు, ఇట్టి కార్య క్రమంలో మండల విద్యాధికారి చంద్ర శేఖర్, మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టరులు గోరుమంతుల ప్రవీణ్ , పల్లి శేఖర్, ఏఎంసీ చైర్మన్ ఎల్లాల రమ, లాస్య, గ్రామ ప్రముఖ వైద్యులు రాజమల్లయ, జాతీయ క్రీడాకారుడు ఏలేటి ముత్తయ్య, జగిత్యాల జిల్లా విద్య సెక్టరాల్ ఆఫీసర్ మహేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగరాజ కుమారి, పుల్ల శేఖర్ గౌడ్ , అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ సారే తెలంగాణ జాతిపిత...

### విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా కన్వీనర్ అందె భాస్కరాచారి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 6: తెలంగాణ ఉద్యమానికి ఊపిరులుదిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ జాతిపిత అని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా కన్వీనర్ అందె భాస్కరాచారి అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం ఉద్యమించారని, ఆయన తరచుగా నదీ జలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూల కారణమని పేర్కొనేవారు. జయశంకర్ సార్ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ గా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ విద్యావేత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం కోసం జీవిత కాలం వరకు పరితపించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ సార్ అని అందె బాస్కరాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఆచార్య జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించనప్పటికీ గత వారం రోజుల నుండి కొన్ని విపరీత ధోరణి వినిపిస్తున్న మన తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించడానికి తీవ్ర ప్రయత్నాలు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. ఎవరు ఏమన్నా ముమ్మాటికి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని విశ్వబ్రాహ్మణ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అందే భాస్కరాచారి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామగిరి సదానందం ప్రధాన కార్యదర్శి కట్ట శంకరమూర్తి తదితర సంఘం నాయకులతో ఈరోజు జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రామగిరి సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృ సంఘం జిల్లా కన్వీనర్ అందే భాస్కరాచారి, కో కన్వీనర్ నూతి రమేష్ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామగిరి సదానందం, కట్ట శంకరమూర్తి, ఉపాధ్యక్షులు కొండపర్తి మురహరి చారి, కాటారం మండల అధ్యక్షులు వంగల జనార్ధన చారి, భూపాలపల్లి సంఘ నాయకులు పొనుగోటు రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఎన్డీయేకు పాశ్వాన్ పార్టీ గుడ్ బై

పాట్నా, జూన్ 6,: మరో ఏడాదిలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ అధికార కూటమిలో సైతం చీలికలు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమిలో మంత్రిగా ఉన్న లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్.. ఈ మేరకు సంకేతాలు ఇచ్చారు. జాతీయ రాజకీయాలకు దూరం కావాలని భావిస్తున్నట్టు ప్రకటించారు. 'జాతీయ రాజకీయాల్లో ఎంతోకాలం ఉండలేనని నేను గతంలో కూడా చెప్పాను. బీహార్, బీహారీ ప్రజల కోసమే నేను రాజకీయాల్లోకి వచ్చాను' అని పాశ్వాన్ సోమవారం మీడియాకు చెప్పారు. 'బీహార్, బీహార్ ప్రజలే తొలి ప్రాధాన్యం అనేదే నా దృక్కోణం. బీహార్ అభివృద్ధి చెందాలని, ఇతర అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీపడాలని ఎల్లప్పుడూ నేను కోరుకుంటాను. నేను మూడోసారి ఎంపీగా గెలిచిన తర్వాత ఢిల్లీలో ఈ పని సాధ్యం కాదని నాకు తెలిసివచ్చింది' అని అన్నారు. చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విషయం తెలిసిందే. తన ఉద్దేశాన్ని పార్టీ పెద్దలకు ఇప్పటికే తెలియజేశానని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా తిరిగి బీహార్‌కు రావాలన్న నా ఆకాంక్షను పార్టీ ముందు ఉంచాను. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నేను పోటీ చేయడం పార్టీకి ఉపయోగపడుతుందా? అనే విషయంలో మా పార్టీ పరిశీలన చేస్తున్నది. నేను అసెంబ్లీ ఎన్నికల్లో మంచి సామర్థ్యం ప్రదర్శించగలనని, మా కూటమి కూడా సామర్థ్యం చాటుందని భావించినట్టయితే నేను అసెంబ్లీకి కచ్చితంగా పోటీ చేస్తాను' అని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. చిరాగ్ పాశ్వాన్ రాజకీయ ఆకాంక్షలపై చాలా చర్చలే ఉన్నాయి. అయితే.. ఆయన మాత్రం ముఖ్యమంత్రి పదవి విషయంలో ఊహాగానాలను కొట్టిపారేస్తున్నారు. 'బీహార్‌లో ప్రస్తుతం సీఎం పోస్టు ఖాళీగా లేదు.. ఎన్నికల తర్వాత కూడా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతారు' అని ఆయన చెప్పారు. పాశ్వాన్‌ను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దింపే విషయంలో త్వరలోనే ఎల్జేపీ ఒక లాంఛన ప్రకటన చేస్తుందని భావిస్తున్నారు. రిజర్వ్‌డ్ సీటు నుంచి కాకుండా జనరల్ స్థానం నుంచి పాశ్వాన్ పోటీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నదని ఎల్జేపీ బీహార్ ఇన్‌చార్జ్, జుమాయి ఎంపీ అరుణ్‌భారతి అన్నారు. 'చిరాగ్ ఏదో ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదు కనుక అతను జనరల్ స్థానం నుంచి పోటీ చేయాలని పార్టీ భావిస్తున్నది' అని ఆయన తెలిపారు. తద్వారా రాష్ట్ర రాజకీయాల్లో మరింత పెద్ద పాత్ర పోషించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలు వెళతాయి' అని ఆయన పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన భోజ్‌పూర్ జిల్లా అరాలో నవ్ సంకల్ప్ మహాసభ పేరిట పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ అసెంబ్లీకి పోటీ చేయడంపై లాంఛన ప్రకటన ఉంటుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాలపై కేంద్రీకరించాలని చిరాగ్ నిర్ణయించుకున్నారని, జాతీయ నాయకత్వ పాత్ర నుంచి తప్పుకోవాలని భావిస్తున్నారని పార్టీ సీనియర్ నేతలు ధృవీకరిస్తున్నారు. ఈ క్రమంలోనే మోదీ క్యాబినెట్ నుంచి కూడా ఆయన తప్పుకుంటారని తెలుస్తున్నది. బీహార్ అసెంబ్లీకి అక్టోబర్, నవంబర్ నెలల మధ్య మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. బీహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే బీజేపీ, జేడీయూ కూటమితోపాటు ఆర్జేడీ నేతృత్వంలోని కాంగ్రెస్, ఇతర పార్టీల ఇండియా కూటమి బరిలో ఉండగా.. తాజాగా ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సూరజ్ పార్టీ కూడా సై అంటున్నది. ఈ ముక్కోణ పోటీలో గెలుపెవరిదన్నది ఆసక్తికరంగా మారింది.

# రద్దీగా రేషన్ షాపులు



మహబూబ్ నగర్, జూన్ 6, : సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేద ప్రజలు బారులు తీరారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేసింది.కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూనిట్ కు ఐదు కిలోల చొప్పున, మూడు నెలలకు 15 కిలోలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు ఒక్కో యూనిట్ కు ఒక కిలో చొప్పున కలిపి ఈనెల ఒకటి నుండి లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సన్న బియ్యం ఇస్తుండడంతో మూడు నెలల రేషన్ కోటా బియ్యం కోసం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరుతున్నారు.దొడ్డు బియ్యానికి బదులు ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇస్తుండడంతో రేషన్ కార్డు దారుల్లో 90 శాతానికి పైగా తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకెళ్తున్నారు. ఫలితంగా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం స్టాక్ ఉండడం లేదు. పూర్తిగా ఉచితంగా అందులో సన్నబియ్యం ఇస్తుండడంతో పేదలంతా బియ్యం తీసుకెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యానికి తోడు, కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యం ఇవ్వడానికి నిర్ణయించడంతో పేదలు రేషన్ బియ్యం షాపులకు పరుగులు పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు బియ్యం కోసం బారులు తీరుతున్నారు.మహబూబాబాద్ జిల్లాలో రేషన్ కార్డు దారులకు ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, గార్ల, మరిపెడ, కొత్తగూడా మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు నిరంతరాయంగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా బియ్యం రవాణా చేస్తున్నారు.జిల్లాలో 2 లక్షల 43 వేలకు పైగా రేషన్ కార్డులు ఉండగా, ప్రతినెల 4,805 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఈసారి జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒకేసారి మూడు నెలల బియ్యం 14,415 మెట్రిక్ టన్నులు అవసరం కావడంతో, రైస్ మిల్లుల నుంచి సీఎంఆర్ కింద సేకరించి స్టేజ్ 1 గోదాము నుంచి స్టేజ్ 2 మండల స్థాయి స్టాక్ పాయింట్లకు పంపి అక్కడి నుంచి రేషన్ డీలర్లకు నేరుగా లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు. కొద్దిసేపు కూడా గోదాం వద్ద బియ్యం లారీలను నిలపకుండా, ఇలా రాగానే అలా లారీలు, ట్రాక్టర్లలో దిగుమతి చేసి గ్రామాలకు తరలిస్తున్నారు.చేతగాక పోయినా తప్పకుండా బియ్యం కోసం నెల నెల రేషన్ షాపుకు పోవాల్సి వచ్చేది. రేవంత్ రెడ్డి సర్కారు వచ్చినంక సన్నబియ్యం ఇస్తుండడంతో వాటితోనే జీవనం గడుస్తోంది. ఇప్పుడు ప్రధానమంత్రి మోడీ మూడు నెలల బియ్యాన్ని ఒక్కసారే ఇవ్వడం, రేవంత్ రెడ్డి సారు ఆ బియ్యం పూర్తిగా సన్నవి ఇవ్వడం మాకు మంచి బువ్వ తినే అవకాశం దక్కింది. అట్లనే నెల నెల రేషన్ షాపుకు పోయే గోస తప్పించారు.

# కేసీఆర్ ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమే

**-రైతును రాజుగా చేసే దిశగా గత సర్కార్ కృషి**
**-ఆయిల్ ఫాం ఫలాలతో రైతుల ఆర్థికాభివృద్ధి**
**-కాంగ్రెస్ పాలనలో ఆకాశం వైపు చూస్తున్న రైతులు**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని ప్రతినిధి (ముత్తారం), జూన్ 06: ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గత బీఆర్ఎస్ సర్కార్‌లో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలోచన చేశారని ఆయన గుర్తు చేశారు. మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా నీళ్లు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెట్టుబడి సాయం అందించారని ఆయన తెలిపారు. ఒకే పంటకు పరిమితమైన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన నాంసాని సమ్మయ్య ముందుకు వచ్చి ఆయిల్ ఫాం పంట సాగు చేశారని, మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చిందన్నారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు.కేసీఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో... ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేసిండో అర్థం అవుతుందన్నారు.

అయితే ఈనాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు నీళ్లు అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడం అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందని, కనీసం పంట కొనేవాళ్లు కరువయ్యారని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన రైతులకు మేలు చేశారని, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

**వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ**
**వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక ,**
**సాహసోపేత నిర్ణయాలతో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన**
**11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం**
**పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి**



కరీంనగర్ జూన్ 06: 11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపో తుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

**జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్**



కరకగూడెం జూన్ 06 : గ్రామంలోని పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తామని, డబ్బు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సూచించారు.కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ పాఠశాలలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం అందరికీ ఉందని అన్నారు. ఈ విద్యా సంవత్సరమే నవోదయ విద్యాలయం ప్రారంభం: ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయంలో విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి జిల్లా విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు జరుగుతున్న వసతులను పరిశీలించి జూన్ 12వ తేదీ కల్లా అన్ని రకాల పనులను పూర్తి చేసి పాఠశాలల సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి జి.మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల సమాఖ్య సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో జరిగింది


**డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై**
**అభ్యంతరాలు, తెలియజేస్తూ**
**చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను**
**కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు**

కరీంనగర్ జూన్ 06 : కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లో పక్షుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు.ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లలో మంథని పీఏసీఎస్ రికార్డ్ బ్రేక్

**-జిల్లాలోనే గత ఐదేళ్లలో మంథని పీఏసిఎస్**
**అత్యధికంగా ధాన్యం కొనుగోళ్లు**
**-ఈసారి 4.26లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ**
**-అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి**
**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని ప్రతినిధి, జూన్ 06: వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయి ధాన్యం కొనుగోళ్లు జరిపి పాత రికార్డులు బ్రేక్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. జిల్లాలోనే మంథని పీఏసిఎస్ అధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ గత ఐదేళ్లలో అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు జరుపుతూ వస్తోంది. ఈసారి మంథని పీఏసిఎస్ 4లక్షల 26వేల 860 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులను దళారుల భారి నుంచి ధగా పడకుండా కాపాడేందుకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సహకార సంఘాల ద్వారా ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా సహకార సంఘాల పటిష్ట అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని అన్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామగ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరూ ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈసారి పక్కా ప్రణాళిక తో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు జరిపామని అన్నారు. రైస్ మిల్లర్లు గతంలో క్వింటాళ్ కు రెండు మూడు కిలోల ధాన్యం కోత విధించేవారని, ఈసారి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మిల్లర్లు ధాన్యంలో ఒక్క గింజ కూడా కోత విధించకుండా చూశామన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ఈసారి ప్రశాంతంగా కొనుగోళ్లు జరిపామన్నారు. ఈ రబీ సీజన్ లో సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (35) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాల్లో సహకార సంఘం ద్వారా అత్యధికంగా ధాన్యం కొనుగోల్లు జరుపుతూ జిల్లాలో టాప్ లో నిలుస్తున్నామని తెలిపారు. రబీ 2021 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 4414 మంది రైతుల నుంచి 3లక్షల 64వేల031 క్వింటాళ్ళు సేకరించి రూ.68 కోట్ల 70 లక్షల70వేల612 వ్యాపారం చేశామని తెలిపారు. ఖరీఫ్ 2021-22 సీజన్ లో32 కేంద్రాలు 4844 మంది రైతులు 3లక్షల 19వేల879 క్వింటాళ్ళు సేకరించి 62కోట్ల31లక్షల95వేల 424 వ్యాపారం చేశామని, రబీ 2022 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 2649 మంది రైతుల నుంచి 1లక్ష 79వేల476 క్వింటాళు ్ళ సేకరించి 35కోట్ల17లక్షల40వేల816 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2022-23 సీజన్ లో34 కేంద్రాలు 5009 మంది రైతులు 3లక్షల 48వేల044 క్వింటాళ్ళు సేకరించి 71కోట్ల34లక్షల11వేల740 వ్యాపారం చేశామని, రబీ 2023 సీజన్ లో 33 కేంద్రాలు నిర్వహించి 3820 మంది రైతుల నుంచి 3లక్షల 63వేల360 క్వింటాళ్ళు సేకరించి 74కోట్ల28లక్షల80వేల560 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2023-24 సీజన్ లో33 కేంద్రాలు 3117 మంది రైతులు నుంచి2లక్షల 28వేల932 క్వింటాళ్ళు సేకరించి 46కోట్ల97లక్షల17వేల232 వ్యాపారం చేశామని, రబీ 2024 సీజన్ లో 37 కేంద్రాలు నిర్వహించి 5109 మంది రైతుల నుంచి 3లక్షల 68వేల248 క్వింటాళ్ళు సేకరించి, 75కోట్ల40లక్షల55వేల408 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2024-25 సీజన్ లో35 కేంద్రాలు నిర్వహించి5216 మంది రైతులు నుంచి 3లక్షల 69వేల823 క్వింటాళ్ళు సేకరించి 85కోట్ల13లక్షల19వేల511 వ్యాపారం చేశామని, ఈ రబీ 2025 సీజన్ లో 35కేంద్రాలు నిర్వహించి 5148 మంది రైతుల నుంచి 4లక్షల 26వేల860 క్వింటాళ్ళు సేకరించి రూ.98కోట్ల46లక్షల11వేల472 వ్యాపారం చేశామని తెలిపారు. ఈ రబీ సీజన్ లో విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.నరేష్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు, సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, "Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. "Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999